# రజకుల అభ్యున్నతికి కృషి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న రజకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై11, ప్రభాతవార్త :** మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని ఎదిర డివిజన్ లో రజక సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం అసంపూర్తిగా నిర్మించింది. అసంపూర్తిగా ఉన్న రజక సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణాన్ని పూర్తి చేయుటకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి రూ.5 లక్షల నిధులను మంజూరు చేసినందుకు గాను రజక సంఘం సభ్యులు ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలన్నారు. మంచి చదువులు చదువుకుంటేనే అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. చదువుతోపాటు ఏదైనా ఒక వృత్తి విద్యలో పిల్లలు ప్రావీణ్యం సాధించే విధంగా వారికి ప్రత్యేక శిక్షణ ఇప్పించాలన్నారు. రజకులకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎల్లంగారి భరత్ కుమార్, బి.శ్రీనివాసులు, బి.విజయ్ కుమార్, పి.మోహన్, బి.రవికుమార్, పి.నాని, బికె శ్రీకాంత్, బి.మల్లేష్,టి.నర్సింహులు పాల్గొన్నారు.

# కేంద్ర జలశక్తి అభియాన్ కమిటీ పర్యటన




లింగసానిపల్లిలో సోప్‌పిట్ పరిశీలిస్తున్న జలశక్తి నోడల్ అధికారి

**బిజినేపల్లి, జూలై 11 ప్రభాతవార్త:** లింగసానిపల్లి, నంది వడ్డేమాన్ గ్రామాలలో చేపట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం పనులను శుక్రవారం కేంద్ర జలశక్తి అభియాన్ కమిటీ నోడల్ అధికారి అతర్వ్ పవర్ పరిశీలించారు. లింగసానిపల్లి గ్రామంలో చేపట్టిన కమ్యూనిటీ సోప్ పిట్ సందర్శించి ఏ విధంగా ఉపయోగ పడుతుందో గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. నందివడ్డేమాన్‌లో సూరయ్య కుంట సందర్శించి కుంట నుండి తీసిన మట్టి రైతులుకు ఉపయోగపడిందా లేదా అనే విషయాన్ని స్వయంగా రైతులను అడిగి తెలుసుకున్నారు. కుంటల్లో తీసిన మట్టి వ్యవసాయ పంట పొలాలకు కొట్టుకోవడం వల్ల భూములు సారవంతం అవుతాయని తెలిపారు. కమ్యూనిటీ సోప్ పిట్, కుంటలోన మట్టి తీయడం వలన భూగర్భ జలాలు పెరుగుతాయని గ్రామాల్లో చేపట్టిన పనులు సంతృప్తికరంగా ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అడిషనల్ డిఆర్‌డిఓ రాజేశ్వరి, రాజేష్ కుమార్, క్రాంతి కుమార్, పవన్, మండల అభివృద్ధి అధికారి కతాలప్ప, ఏపీవో మల్లికార్జున్, ఈసీ రామ్మోహన్,సాంకేతిక సహాయకులు రాజు, రమేష్ కార్యదర్శి లింగారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్, నాగేంద్రం, దేవదాసు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంతర్‌రాష్ట్ర ఏటీఎం దొంగల ముఠా అరెస్ట్



ఏటీఎం దొంగల ముఠాను అరెస్ట్ చేసి మీడియా ముందు ప్రవేశపెట్టిన ఎస్సై చంద్రశేఖర్

**భూత్పూర్,జూలై 11,ప్రభాతవార్త :** అటోమెటెడ్ టెల్లర్ మిషన్(ఏటీఎం)ల వద్ద డూప్లికెట్ కార్డులతో మోసాలకు పాల్పడుతూ అమాయకుల దృష్టిని మరల్చి పిన్‌నెంబర్లు గమనిస్తూ డబ్బులు డ్రా చేస్తూ మోసాలకు పాల్పడిన ఏటీఎం దొంగల ముఠాను శుక్రవారం భూత్పూర్ పోలీసులు చాకచక్యంతో పట్టుకున్నారు.భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ కథనం ప్రకారం మహారాష్ట్రకు చెందిన రోహిత్ ఓం శంకర్ మధుకర్ శర్మ అలియాస్ రోహిత్ శర్మ,ముకేష్ సంతోష్ వాగ్రే అలియాస్ ముకేష్‌లు గత నెల 30న ముంబయిలో కారు తీసుకుని దారిపొడవునా ఏటీఎంల వద్ద మోసాలకు పాల్పడుతున్నారు.తెలంగాణలోని జహీరాబాద్,నిర్మల్, హైదరాబాద్,భూత్పూర్‌లలో వీరు మోసాలకు పాల్పడినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.వీరు ఎటీఎం సెంటర్లలో అమాయకులను గుర్తించి డబ్బు డ్రా చేసి ఇస్తామని చెబుతూ మాయమాటలు చెప్పి పిన్ నెంబర్లు తెల్సుకుని అమాయకులను ఏటీఎం పనిచేయడంలేదని పేర్కొంటూ తదుపరి బ్యాలెన్స్ తెల్సుకుని మొత్తం డబ్బులు డ్రా చేసుకుని మోసాలకు పాల్పడ్డారని ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.ఇదేక్రమంలో ఈ నెల 5న భూత్పూర్‌కు చెందిన బత్తుల అనిల్‌కుమార్ అనే వ్యక్తి భూత్పూర్ ఎస్‌బీఐ ఏటీఎం వద్దకు వెళ్లి డబ్బులు డ్రా చేసే సమయంలో సదరు బత్తుల అనిల్ కుమార్‌తో పాటు మరికొంత మంది ఏటీఎంలోనికి ప్రవేశించి అనిల్‌కుమార్ పిన్‌నెంబరును గమనించి డ్రా చేసి ఇస్తామని చెప్పి,ఎటీఎం పనిచేయడంలేదని చెప్పి అతను వెళ్లిన తర్వాత అతని అకౌంట్‌లో ఉన్న రు.40వేలను స్వాహా చేశారు.ఇలా చాలా ఏటీఎంల వద్ద టార్గెట్ చేస్తూ లక్షల రూపాయల్ని దోచుకుంటున్నారని ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.ఈ విషయమై సదరు బాధితుడు ఈ నెల 6న భూత్పూర్ పీఎస్ ఫిర్యాదు చేయగా కేసు నమోదైంది.కాగా,శుక్రవారం భూత్పూర్‌లోని యాక్సిస్ బ్యాంక్ ఏటీఎం సెంటర్ వద్ద ఇద్దరు అనుమానాస్పదంగా తిరుగుతుండగా డ్యూటీలో ఉన్న తమ పోలీసులకు అనుమానం వేసి వారిద్దరిని పారిపోతుండగా అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయటపడింది.పీఎస్‌లో వీరిని విచారించగా వారి వద్ద ఉన్న ఫేక్ ఎటీఎం కార్డులు,కొంత నగదు కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.ముఠాను పట్టుకోవడంలో చాకచక్యం ప్రదర్శించిన హెడ్ కానిస్టేబుల్ నాగరాజు,కానిస్టేబుల్స్ రాఘవేందర్,రంజిత్‌లను ఎస్సై చంద్రశేఖర్ అభినందించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి

**దామరగిద్ద, జూలై 11 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల ఇళ్లకు ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి ముగ్గు వేసి పూజ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేస్తామని అలాగే సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, హౌసింగ్ పీడీ, ఎంపీడీఓ సాయి విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాల్ రెడ్డి, నాయకులు పుట్టి ఈదప్ప, శ్రీనివాస్, ఆనంద్, ఖాజామీయా, జీకే వెంకటప్ప,అంజప్ప, లక్ష్మణ్, చౌడప్ప, వెంకటప్ప, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలే లక్ష్యం



రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, సైన్స్‌అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

- కార్పొరేట్‌కు ధీటుగా సర్కార్ దవాఖాన
- వైద్య సేవ అతి పవిత్రమైనది
- వైద్యులను దేవుడిగా భావించే నమ్మకాన్ని నిలబెట్టాలి
- మెడికల్ కళాశాలలకు అన్ని వసతులు కల్పిస్తాం
- గ్రామీణ వైద్య బలోపేతానికి చర్యలు
- మంత్రులు జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ



పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న మంత్రులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,జూలై 11 ప్రభాతవార్త:** వైద్య సేవల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా ఉండేలా వసతులను కల్పించి, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర వైద్యఆరోగ్య,కుటుంబ సంక్షేమం, సైన్స్ అండ్ టెక్నాలజీశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. తెలంగాణ ప్రజల అవసరాలు, వైద్య సేవల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, అత్యాధునిక టెక్నాలజీతో కూడిన వైద్య విద్యను అందించేలా చర్యలు తీసుకుంటామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి స్పష్టం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేలు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డిలతో కలిసి మంత్రులు పర్యాటక సంస్కృతిక శాఖ జూపల్లి కృష్ణారావు, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, కుటుంబ సంక్షేమం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ దామోదర రాజనర్సింహ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. వెల్దండ నుండి సిర్సనగండ్ల వరకు రూ.40కోట్లతో నిర్మించే బీటీ (డబుల్) రోడ్డునకు శంకుస్థాపన, కొత్త గేట్ నుండి తలకొండపల్లి వరకు సుమారు 22 కిలోమీటర్ల వరకు రూ.65 కోట్ల వ్యయంతో నిర్మించే బీటీ (డబుల్) రోడ్డుకు, కల్వకుర్తి పట్టణంలో రూ.45.50 కోట్లతో నిర్మించే 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన, నాగర్‌కర్నూర్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన మెడికల్ కాలేజీ భవనాల ప్రారంభోత్సవం, నూతన ప్రభుత్వ హాస్పిటల్ నిర్మాణానికి, నూతనంగా నిర్మించే ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు శంకుస్థాపన మంత్రులు చేశారు.నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ సమీపంలో 26 ఎకరాల్లో రూ.180 కోట్లతో ఖర్చుతో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవనాల ప్రారంభోత్సవంతో పాటు, 235 కోట్ల రూపాయలతో 550 పడకల సామర్థ్యంతో అధునాతన వసతులతో నూతన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ శంకుస్థాపన పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌తో కలిసి మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ఆసుపత్రులు మెడికల్ కళాశాలకు అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అందుకు అనుగుణంగానే అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించడంతో పాటు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. మెడికల్ కాలేజీలో నిమ్స్, ఉస్మానియా స్థాయి వసతులు ఉండాలి, కార్పొరేట్ స్థాయిలో ఆస్పత్రులను తీర్చిదిద్దే ప్రయత్నం, ప్రతి 35 కిలోమీటర్లకు ట్రామా కేంద్రం,జిల్లాకు ఓ నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఆలోచనని తెలిపారు. తెలంగాణ 4 ప్రధాన నగరాల్లో క్యాన్సర్ నిర్ధారణ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం మెడికల్ కళాశాలలకు అవసరమైన సదుపాయాలు, అసిస్టెంట్ ప్రొఫెసర్లను, ఎక్యుమెంట్స్ ఏర్పాటు చేయలేదని, రానున్న సంవత్సరం రోజుల్లో రాష్ట్రంలో ఉన్నఅన్ని వైద్యకళాశాలల్లో పూర్తిస్థాయిలో వసతులు కల్పిస్తామని మంత్రి తెలిపారు. వైద్యులకు,వైద్యరంగానికి ఏ సమస్య ఉన్నా నేను సహకరిస్తా,క్వార్టర్లు,హాస్టళ్లు,డిజిటల్ తరగతులు కల్పించేందుకు చర్యలు, ఉపకార వేతనాలు మంజూరు చేస్తామన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అత్యంత ప్రామాణికమైన, అత్యున్నతమైనదని అందుకు అనుగుణంగా వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

**నమ్మకాన్ని నిలబెట్టాలి...**

**రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి**



వైద్యులను ప్రజలు దేవుడితో పోలుస్తారని, ఆ విధమైన నమ్మకాన్ని ప్రజలకు కల్పిస్తూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మెడికల్ కళాశాలకు 50 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ విద్యార్థుల రవాణా సదుపాయానికి ఎలక్ట్రానిక్ బస్సును ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. జూనియర్ వైద్యులు తమ సొంత గ్రామాలను మరువకూడదని, గ్రామీణ స్థాయి ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు కృత నిశ్చయంతో పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని మంత్రి సూచించారు. వైద్య విద్యార్థుల కల నేటితో నెరవేరిందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వైద్యులు రోగులకు మందులతో పాటు రోగాలు రాకుండా ముందు జాగ్రత్తగా ఎలా ఉండాలో తెలియపరచాలని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.

**ప్రజల అవసరాలకు పరితపించే నవ యువ ఎమ్మెల్యే...**

**రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**



నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే యువకుడు అని ప్రజల అవసరాలకు పరితపించే వ్యక్తి అని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడికల్ కళాశాలకు అవసరమైన ఏర్పాట్లను తన చారిటీ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. నాగర్ కర్నూల్ ప్రజలకు మెరుగైన వైద్య -మిగతా4లో..

# విద్యార్థుల హాజరు విషయంలో నిర్లక్ష్యం వద్దు

- భోజనం మెనూ ప్రకారం వడ్డించాలి
- కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశం



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్‌బ్యూరో, జూలై11, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల హాజరును ప్రతి రోజు ఫేషియల్ రికగ్నిషన్ యాప్ ద్వారా క్యాప్చర్ చేయాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మిని సమావేశ మందిరంలో వెబ్‌ఎక్స్ ద్వారా ఎంఈవోలు, హెడ్ మాస్టర్లు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్, ఎస్.ఓ. లతో ఏర్పాటు చేసిన వెబ్‌ఎక్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఫేషియల్ రికగ్నిషన్ యాప్ అటెండెన్స్ ద్వారా విద్యార్థుల హాజరును ప్రతి రోజు విధిగా నమోదు చేయాలని. విద్యార్థుల హాజరు శాతం జిల్లాలో చాలా తక్కువగా ఉందని, ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ యాప్‌లో మొబైల్ నెట్వర్క్ రాకున్నా విద్యార్థుల హాజరును నమోదు చేయవచ్చుని, ఇంటర్నెట్ వచ్చిన తర్వాత ఆటోమేటిక్‌గా డేటా అప్లోడ్ అవుతుందని, నెట్వర్క్ సాంకేతిక సమస్యల సాకుతో విద్యార్థుల అటెండెన్స్‌ను నిరక్ష్యం వహించ రాదని స్పష్టం చేశారు. స్కూల్‌లో అటెండెన్స్ నమోదు చేయడం, హెడ్ మాస్టర్ల బాధ్యత. అన్నారు ఖచ్చితంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు నమోదు అమలు చేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత విద్య శాఖ కార్యాలయ అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రైమరీ పాఠశాలల విద్యార్థులకు అక్షరమాల, గుణింతాలు, వర్ణమాల నేర్పించాలన్నారు. ఇంటర్మీడియట్ కళాశాలలో చదివే విద్యార్థులకు పుస్తకాలు వచ్చాయా అని సంబంధిత ఇంటర్మీడియట్ అధికారిణికి అడిగి తెలుసుకున్నారు. సిసి టీవీ లను ఇన్స్టలేషన్ చేయించుకోవాలని, ఇంటర్ విద్యార్థుల పాస్ పర్సంటేజ్ వంద శాతం నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలకు హెల్త్ చెకప్‌లు ఆర్.బి.ఎస్.కే. ద్వారా ఎన్ని చోట్ల చేశారని ప్రిన్సిపల్స్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు వడ్డించే ఆహారం వేడిగా, మెనూ ప్రకారం వడ్డించాలని కలెక్టర్ ప్రిన్సిపల్స్‌ను, సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శంకరాచారి, బీసీ వెల్ఫేర్ అధికారిణి ఇందిరా, సాంఘిక సంక్షేమ శాఖ డి.డి.సునీత సి.ఎం.ఓ. బాలు యాదవ్, ఎ.ఏం.ఓ. దుంకుడు శ్రీనివాస్, ఆర్.సి.ఓ లు, డి.సి.ఓ లు, ఎంఈవో లు, ఎస్.ఓ లు, హెడ్ మాస్టర్లు, ప్రిన్సిపల్స్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఒక ఫోన్ కాల్‌తో ఖాతా ఖాళీ..

**చిన్నచింతకుంట, జూలై 11 ప్రభాతవార్త :** రోజురోజుకు సైబర్ నేరగాలు ఖాతాలో నుంచి డబ్బులను మాయం చేస్తున్నారు. ఇందులో భాగంగానే తాజాగా కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామంలో ఒకరి ఖాతాలోంచి దాదాపు రూ .18,50,000 మాయం చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కల్వ కన్నయ్య అనే వ్యక్తికి సైబర్ నేరగల్లా నుంచి, గత నెల 19న గుర్తుతెలియని ఫోన్ కాల్ వచ్చింది,మీ ఆధార్ కార్డు మిస్‌యూస్ అయిందని,మీఖాతాల్లో డబ్బులు ఉండేవిధంగా చూసుకోవాలంటూ ఫోన్ కాల్స్ రావడంతో పాటు వారు అతన్ని నమ్మించేందుకు బలవంతం చేశారు. అతను వెంటనే సమీపంలోని బ్యాంకు వద్దకు వెళ్లి వెంటనే విడుతల వారీగా దాదాపు రూ.18,50,000వరకు అర్‌టీజీఎస్ రూపంలో అపరిచిత ఖాతాలోకి డబ్బులను ట్రాన్స్‌ఫర్ చేశారు. కొన్నిరోజులు గడిచింది. తాను సైబర్ నేరగాల ద్వారా మోసపోయానని గ్రహించి చిన్నచింతకుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్‌లాల్ నాయక్ తెలిపారు.

# 50మందికి ఉద్యోగాలు

- ఎన్టీఆర్ కళాశాలలో ఉద్యోగ మేళా విజయవంతం

**మహబూబ్‌నగర్‌బ్యూరో,జూలై11, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్), మహబూబ్నగర్‌లో టియస్‌కెసి సౌజన్యంతో మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జాబ్‌మేళాను నిర్వహించారు.ఈ ఉద్యోగమేళలో భాగంగా మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ నుండి టెక్‌మహీంద్రా,స్టార్ టెక్,ముత్తూట్ ఫైనాన్స్,ఎస్బిఐ బ్యాంక్, వైసీస్ క్లౌడ్ టెక్నాలజీస్ కంపెనీలు పాల్గొనగా 200మంది అభ్యర్థులు హాజరుకాగా, 50మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. వైసీస్ క్లౌడ్ టెక్నాలజీస్13, టెక్ మహీంద్రా7, ఎస్బిఐ లైఫ్14, ముత్తూట్ ఫైనాన్స్16 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కళాశాలకు వచ్చిన హెచ్‌ఆర్‌లను అభినందిస్తూ ఇదే విధంగా కళాశాలలో జాబ్‌మేళాలు కండక్ట్‌చేస్తూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని కోరుతూ ఈ ఉద్యోగమేళాలో ఎంపికయిన అభ్యర్థులను అభినందించారు.కార్యక్రమంలో భాగంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పద్మాఅనురాధ,అమీనాముంతాజ్,ఐక్యూఏసి కోఆర్డినేటర్ శ్రీదేవి,టీఎస్‌కేసి కోఆర్డినేటర్ డాక్టర్ హరిబాబు,టిఎస్‌కే సి మెంటర్ పీ.స్వరూప, అదేవిధంగా మ్యాజిక్ బస్సుఫౌండేషన్ ట్రైనర్ ఫయాజ్ పాల్గొన్నారు.



కంపెనీ ప్రతినిధులతో ఉద్యోగం పొందిన అభ్యర్థులు

# మెరుగైన వైద్య సేవలు అందించాలి



ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలి
- జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

**దేవరకద్ర, జూలై 11 ప్రభాతవార్త:** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. శుక్రవారం దేవరకద్ర మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించి, దేవరకద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఆసుపత్రిలోని అన్ని గదులను, ఓపీలను, అత్యవసర సేవ విభాగాలను తనిఖీ చేశారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు, గర్భిణులకు, మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు 60మంది ఓపి నమోదుచేసుకున్నట్లు మెడికల్ ఆఫీసర్ వివరించారు. వైద్యశాలకు వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడారు.ప్రసవాలకు సంబంధించిన రిజిస్టర్‌ను పరిశీలించి,అందుకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యసేవల గురించి ఆరా తీయగా సక్రమంగా అందుతున్నట్లు రోగులు సమాధానం చెప్పారు.

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి....**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే దోమల నివారణకు పరిష్కార మార్గమని కలెక్టర్ విజయేంద్రబోయి అన్నారు. వార్డులలో నివాసమున్న ప్రజలకు డ్రైడే పాటించాలని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే దోమల ద్వారా వ్యాధులు నివారించవచ్చు అని అన్నారు. ఇంటి పరిసరాలలో ప్లాస్టిక్ డబ్బాలు, పాత టైర్లు, వాడి పాడేసిన కొబ్బరి బోండాలు లేకుండా చూసుకోవాలన్నారు. నిల్వ నీటిలోనే దోమలు గుడ్లు పెట్టి, లార్వా ద్వారా డెంగి, మలేరియా వంటి ప్రాణాంతకరమైన వ్యాధులకు కారణమైన దోమలు వృద్ధి చెందుతాయని కలెక్టర్ ప్రజలకు వివరించారు.

**విద్యార్థులకు నాణ్యమైన విద్య,భోజనం అందించాలి...**

దేవరకద్ర మండలంలో కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసి, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలన్నారు. ఎనిమిదో తరగతి గదికి వెళ్లి విద్యార్థినులతో బోధన, అల్పాహారం భోజనం రుచికరంగా ఉంటుందా అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. విద్యార్థునులతో పాఠాలు చదివించారు. చదువుల్లో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ప్రిన్సిపల్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర వైద్యాధికారి శరత్‌చంద్ర, మున్సిపల్ కమిషనర్ నరేష్‌బాబు, ఈవో సీతనాయక్, తాహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసరావు,అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంటల సాగు విధానంలో వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

**మండల వ్యవసాయ అధికారి మల్లయ్య**

**ఖిల్లాగణపురం, జూలై 11 ప్రభాత వార్త:** రైతులు పంటల సాగు విధానంలో వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి మల్లయ్య అన్నారు. ఎరువులు క్రిమిసంహారక మందులు వాడకం విధానంపై అవగాహన కలిగి ఉండాలని ఎరువులు మందులు ఎక్కువ మోతాదులో వాడడం వలన పంటలు నష్టపోవడంతో పాటు వ్యవసాయ భూమి కూడా సాగుకు పనికిరాకుండా పోతుందని రైతులు దీనిని దృష్టిలో ఉంచుకొని ఎరువులను ఉపయోగించుకోవాలన్నారు జాతీయ భద్రత మిషన్‌పథకం ద్వారా కంది 120కిలోలు జొన్న 300కిలోలు మినుము 80కిలోలు రాగులు 25కిలోలు పంటలకు సంబంధించిన చిరుసంచుల మినీ పూర్తి రాయితీతో సరఫరాచేయడం జరుగుతుందన్నారు ఈ వర్షాకాలానికి సంబంధించి పైన తెలిపిన విత్తనాలు అవసరం ఉన్న రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించి విత్తనాలు పొందాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ పవన్ కళ్యాణ్ క్లస్టర్‌కు సంబంధించిన రైతులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సు నిర్వహిస్తున్న ఏవో

## సిఎం సహాయ నిధి అందజేత

**ఉప్పునుంతల, జూలై 11 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి కింద మండలంలోని 34 మందికి మంజూరు కావడంతో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అచ్చంపేట ఎమ్మెల్యే సతీమణి సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డా. చిక్కుడు అనురాధ చేతుల మీదుగా అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 34 మంది బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి బాధితులకు అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి, నాయకులు కాల్వ గోవర్ధన్ రెడ్డి, సూరం ప్రశాంత్ రెడ్డి (బిట్టు), మండల యూత్ కాంగ్రెస్ ఇంచార్జీ శేఖర్ గౌడ్, ఎస్టీ సెల్ నాయకులు రాందాస్, ఎస్సీ సెల్ నాయకులు పాత్కుల రామచంద్రయ్య, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రత్లావత్ కృష్ణ, తాడురు తిరుపతయ్య, బాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయ నిధి అందజేస్తున్న డా. చిక్కుడు అనూరాధ

## గ్రంథాలయ భవనం నిర్మాణానికి విరాళం

**ఉప్పునుంతల, జూలై 11 ప్రభాతవార్త** :మండలంలోని పెనిమిళ్ళ హైస్కూల్లో గ్రంథాలయ భవనం నిర్మాణం కోసం పరిగి మాజీ ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ స్వర్గీయ హరీశ్వర్‌రెడ్డి సతీమణి గిరిజారెడ్డి రూ. 4 లక్షలు విరాళం అందజేసి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. మాజీ జడ్పిటిసి క్రమశిక్షణ కమిటీ సభ్యులు మారం నిరంజన్‌రెడ్డి కుటుంబ సభ్యులైన మారం శశిరేఖమ్మ ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం ఆమె కూతురు గిరిజారెడ్డి హైస్కూల్లో భవనంతో పాటు లైబ్రరీకి సంబంధించిన పుస్తకాలు, అన్ని వసతులు కల్పించేందుకు తమ సహకారం అందిస్తామని ఆమె పేర్కొన్నారు. మాజీ జడ్పిటిసి మారం నిరంజన్ రెడ్డి చేతుల మీదుగా గ్రంథాలయ భవన నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మారం శశిరేఖ మా కుటుంబ సభ్యులతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ జడ్పిటిసి మారం నిరంజన్ రెడ్డి, మండల విద్యాశాఖాధికారి చంద్ర శేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు సూరం అశోక్ రెడ్డి, కుమార్, నరసింహ, శివకుమార్, స్థానికులు బొడ్డుపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.



పెనిమెళ్ళ హైస్కూల్లో గ్రంథాలయ భవన నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేత

## పత్తి సాగుపై అధికారి సూచనలు

**మండల వ్యవసాయ అధికారి రమేష్**

**ఉప్పునుంతల, జూలై11 ప్రభాతవార్త :** వానాకాలం పంటలో రైతులు సాగు చేసుకున్న పత్తి పంట సాగులో రసం పిలిచే పురుగుల ఉధృతి అధికంగా ఉందని రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్ రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. శుక్రవారం మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో సాగు చేసుకున్న పత్తి పంటలను సందర్శించి పరిశీలించారు. ప్రస్తుత వాతావరణం దృష్ట్యా ప్రతి సాగులో అధికంగా రసం పిలిచే పురుగుల బెడద అధికంగా ఉందని వాటి నివారణ కోసం ఎసిఫేట్ ఎకరానికి 350 గ్రాములు లేదా ఇమిడాక్లోప్రిడ్ 300 మిల్లీ లీటర్లు ఎకరానికి 200 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. పంట పొలాలను పరిశీలించిన వారిలో మండల వ్యవసాయ అధికారి కుర్ర రమేష్‌తో పాటు మండల విస్తీర్ణ అధికారిణి రాగా సంధ్య, రైతులు మంగ రేణయ్య, పానుగంటి హుస్సేన్, కాల్వ గోవర్ధన్ రెడ్డి, మంగ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



పత్తి పంటను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై హర్షం

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్**

**శ్రీరంగాపూర్, జూలై 11 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా 42 శాతం బీసీ రిజర్వేషన్‌తో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగు పెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయం అని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ అన్నారు. ఈచారిత్రాత్మక నిర్ణయాన్ని అమ లు పరిచేందుకు కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రి వర్గ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వే షన్ల అమలుకు అవసరమైన ఆర్డినెన్స్ తీసుకురావాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. 2018 చట్టాన్ని సవరించి బీసీలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం చేసిన ప్రకటన ను ఆయన సామాజిక విప్లవానికి నాందిగా అభివర్ణించారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చేసిన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి అన్న డిమాండ్‌ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉంది అని రాజేంద్రప్రసాద్ యాదవ్ అన్నారు. తెలంగాణ సమాజం ముఖ్యంగా బీసీ సామాజిక వర్గం సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని రాజేంద్రప్రసాద్ యాదవ్ అన్నారు.

## మహిళా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా సంధ్య రెడ్డి నియామకం



**నారాయణపేట టౌన్, జూలై 11 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా శుక్రవారం సంధ్యారెడ్డి నియమితులయ్యారు. నియామక పత్రాన్ని శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డా. పర్ణిక రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ బాధ్యతగా పనిచేస్తూ వృత్తికి న్యాయం చేయాలన్నారు.

## నేడు నారాయణపేటలో వైద్య శిబిరం

**నారాయణపేట టౌన్, జూలై 11 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈనెల 12న విశ్వ మానవతా సంస్థ వ్యవస్థాకులు అల్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్ని రకాల వ్యాధులకు హోమియోపతి వైద్యులకే వైద్య శిబిరం నిర్వహించినట్లు శుక్రవారం కొత్తకోట వెంకటేష్ యాదవ్, యోగా గురువు సురేష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలకు సరైన వైద్యం, ఆరోగ్య జీవన విధానం, హోమియోపతి యోగాలను అందుబాటులోనికి తీసుకోచ్చి, వైద్యంతో పాటు ప్రజలలో ఆరోగ్య చైతన్యం, అవగాహన కల్పించి అందరికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా గత 32 ఏళ్ళుగా నిర్విరామంగా కృషి చేస్తూ దేశ వ్యాప్తంగా వివిధ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ మన్నారు. కీళ్లనొప్పులు, మధుమేహం షుగర్, బీపీ, ఆస్తమా, ఫిట్స్, పక్షవాతం, కాన్సర్, స్త్రీలవ్యాధులు, పిల్లలలో బుద్ధి మాంధ్యం వంటి అన్నిరకాల వ్యాధులకు నిపుణులైన హోమియోపతి వైద్యులచే చికిత్స చేయబడును అన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవలన్నారు. పూర్తి వివరాలకోసం 9160691448 ను సంప్రదించాలన్నారు.

## దేశంలోనే మాడల్ నియోజకవర్గంగా కొడంగల్

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి తిరుపతి రెడ్డి**

**మద్దూర్, జూలై 11 ప్రభాతవార్త:** మద్దూర్, కొడంగల్ నియోజకవర్గమును దేశంలోనే మాడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు మద్దూరు మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో రూ. 3.51 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు, రూ.34 లక్షలతో సీసీ రోడ్డు సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తిరుపతిరెడ్డి మాట్లాడుతు కొడంగల్ నియోజకవర్గములో ఇంజనీరింగ్ కళాశాల, వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల, వెటర్నరీ కళాశాల, జూనియర్ కాలేజీలు, మంజూరు చేయడం జరిగిందనిరెండు డిగ్రీ కాలేజీలు, నూతన మండలాలకు కొత్త భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో రోడ్లకు వేలాది కోట్లు మంజూరు చేయడం వల్ల పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. మారుమూల గ్రామాలలో కూడా నేడు బీటీ రోడ్లు నిర్మించడంతో ప్రజలకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. అభివృద్ధికి అందరూ సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కాడ ప్రత్యేక అధికార వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ విజయ్ కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు మోమినాపురం నరసింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బీములు, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు వీరారెడ్డి, మాజీ సర్పంచ్ వంచర్ల రత్నమ్మ బాలయ్య. మాజీ ఉపసర్పంచ్ మన్నె బస్వరాజ యాదవ్, డిఇ విలోక్, నాయకులు వంచర్ల అవినాష్ కుమార్, ప్రభుదాసు, మైపాల్ రెడ్డి, హనుమంత్ గౌడ్, మజీద్, మహేందర యాదవ్, బిచ్చప్ప తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి తిరుపతి రెడ్డి

## ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలకు : జిల్లా విద్యాధికారి

**చిన్న చింతకుంట, జూలై 11 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులు ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని లాల్‌కోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాలలను పర్యవేక్షిస్తూ గత విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాలు, పాఠశాల నిర్వహణ, న్యూట్రి గార్డెన్ తరగతులను పర్యవేక్షణ చేసి పాఠశాల నిర్వహణ బాగుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ అభినందించారు. పదవ తరగతి విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ ప్రతి సబ్జెక్టును ఇష్టంగా చదివి అర్థం చేసుకోవాలని బాగా చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. జిల్లా స్థాయిలో జరిగే అన్ని ప్రతిభా పోటీలో పాల్గొనాలని ఒక్కో విజయం మిమ్మల్ని మరింత ముందుకు తీసుకెళ్తుందని డీఈవో తెలిపారు. రాబోయే పరీక్షల్లో 580 మార్కులకు పైగా సాధించే విద్యార్థులకు మంచి ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల న్యూట్రి గార్డెన్‌లో జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాధికారి మొక్కలు నాటారు. విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత గురించి తెలియజేస్తూ మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయ బృందం రాజశేఖర్, శ్రీనివాస్, శివకుమార్, ఈశ్వరయ్య రాఘవేందర్, పద్మజ, జయలక్ష్మి, అతియా, సిఆర్‌పి విజయ్ సింహ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న డీఈవో

## హజ్ యాత్రికులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 11 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లా నుంచి 2026లో హజ్ యాత్రకు వెళ్ళదలచిన యాత్రికులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్ కోరారు. శుక్రవారం జిల్లా హజ్ సొసైటీ కార్యాలయంలో జిల్లా సమావేశం నిర్వహించారు. ఆఫ్‌లైన్‌లో కాకుండా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాల్సి ఉంటుందన్నారు. 2026 హజ్ యాత్ర కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు జూలై 31, 2025 వరకు చేసుకోవాలన్నారు. పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ వంటి సర్టిఫికెట్లు జతపరచాల్సి ఉంటుందన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తుదారులు ఏమన్నా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవడానికి నాగర్‌కర్నూల్‌లోని జిల్లా హజ్ సొసైటీ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ప్రతి రోజూ ఉదయం 11 నుండి 1 వరకు సంప్రదించాలని కోరారు. జూలై 31 తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ అని వారు తెలిపారు. హజ్ యాత్రకు వెళ్ళదళిచినవారు వారి పాస్‌పోర్టు వ్యాలిడిటీ 31 డిసెంబర్ 2026 వరకు ఉండాలని వారు సూచించారు. పూర్తి వివరాల కోసం జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హజ్ సొసైటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ హాఫ్, కార్యదర్శి ఆల్ హాజ్ ఇబ్రహీం, అమీర్ అహ్మద్, మోలా పీరా, ఏజాస్, సలీం, జహంగీర్ అలీ, జిల్లా ప్రచార కార్యదర్శి నూరుల్ హక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్

## పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**కల్వకుర్తి, జూలై 11 ప్రభాతవార్త:** విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యా కమిషన్ సభ్యులు డాక్టర్ చారకొండ వెంకటేష్ అన్నారు. గ్రామీణ విద్యను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. శుక్రవారం పట్టణ సమీపంలోని జేపీనగర్ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ గురుకులలో చదివి గొప్ప గొప్ప స్థానాల్లో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణ అంకితభావం నిరంతర శ్రమ మిమ్మల్ని విజయతీరాలకు చేర్చుతాయని ఆయన విద్యార్థులతో అన్నారు. విద్యతోపాటు క్రీడల్లో ఇతర అంశాల్లో కూడా రాణించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. కళాశాల అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి సూచనలు సలహాలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ చారకొండ వెంకటేష్

## ఉత్సాహంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**ఊట్కూర్, జూలై 11 ప్రభాతవార్త:** జిల్లా గ్రామీణఅభివృద్ధి సంస్థ డిఆర్డిఓ ఆధ్వర్యంలో డిపిఆర్ఓ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆదేశా నుసారంగా తెలంగాణ సాంస్కృతిక సారధికళాకారులు శుక్రవారం ఉదయం నర్వ, ఊట్కూర్‌మండలకేంద్రాలలో ఇందిరా మహిళాశక్తి సంబరాలను ఉత్సాహంగా నిర్వహించారు. కళాకారులు పాటలుపాడుతూ ఇందిరమ్మరాజ్యంలో తెలంగాణ ప్రభుత్వం అనేక ప్రభుత్వ పథకాలను అమలు చేసిందని అదేవిధంగా ఉచిత బస్సు 200 యూనిట్ల ఉచితకరెంటు రుణమాఫీ రైతు భరోసా విద్యార్థులకు కేజీ నుండి బిజీ వరకు ఉచితవిద్యను అందిస్తుందని అదేవిధంగా మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తుందని ఆటపాటలద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు పల్లె జానపదాలు ద్వారా మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చేటటువంటి బస్సు ఉపయోగం ద్వారా మహిళా సమాఖ్యకు డబ్బులు వస్తాయని తద్వారా సంఘంలోని మహిళలు చిన్నచిన్న వ్యాపారాలు చేసుకొని జీవనోపాధి పొందచ్చని తెలియజేశారు. నర్వ ఊట్కూర్ మండలాల ఏపీఎంలు, సీసీలు, కళాకారులు రవిశంకర్, కిరణ్, ఎర్ర బాలయ్య, అరుణ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.



మహిళా శక్తి సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం

## నిందితుడికి జైలు శిక్ష జరిమానా విధింపు ; జిల్లా ఎస్పీ

**నారాయణపేట ప్రతినిధి, జూలై 11 ప్రభాతవార్త:** పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని ఉట్కూరు మండలం, పెద్ద జట్రం గ్రామానికి చెందిన నరసప్ప (45) అనే వ్యక్తి పని నిమిత్తం నారాయణపేటకు రాగా అదే గ్రామానికి చెందిన బూడిది రాములు (35) ఒక హోటల్ ముందల నిలబడి ఉన్నా నర్సప్పను బండరాయితో తల పై కొట్టగా తలకు బలమైన గాయమైనందున నారాయణపేట పోలీస్ స్టేషన్లో 2016మే 24 నాడు ఫిర్యాదు ఇవ్వగా అప్పటి పేట ఎస్ఐ సాయికుమార్ కేసు నమోదు చేసి కోర్టులో ఛార్జ్ షీట్ నమోదు చేశారు. జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి. సాయి మనోజ్ నిందితుని పై నేరము నిరూపణ అయినందున ఒక సంవత్సరం జైలు శిక్ష, 1000/రూపాయల జరిమానా విధించడం జరిగింది అని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ప్రస్తుత సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కోర్టు ఏఎస్ఐ కృష్ణయ్య గౌడ్, సిడిఓ అరవింద్ కుమార్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. సురేష్ కోర్టులో వాదనలు వినిపించగా జేఎఫ్‌సిఎం ప్రిన్సిపాల్ జడ్జి శుక్రవారం రోజు తీర్పు వెలువరించడం జరిగింది. నిందితునికి కోర్టులో శిక్ష పడినందున ఎస్పీ పోలీస్ అధికారులను, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభినందించారు.

## బాలుర పాఠశాల విద్యార్థులకు సామగ్రి పంపిణీ

**ఉప్పునుంతల, జూలై11 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల బాలుర ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ సంయుక్తంగా అందజేసిన నోట్‌పుస్తకాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, వర్క్ పుస్తకాలు, ఏకరూప దుస్తులతో పాటు ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు అందించే విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ నోటు పుస్తకాల్లో విద్యార్థులు పాఠ్యాంశాలకు సంబంధించిన ప్రశ్నలకు జవాబులు రాసి వాటిని ఎప్పటికప్పుడు నేర్చుకోవాలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు సూచించారు. దీంతో రాయడం అనేది ఓ నైపుణ్యమని, విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను తమ భావాలను తెలియజేయడానికి అక్షరాలను గుండ్రంగా స్పష్టంగా అందరికీ అర్థమయ్యే విధంగా రాయాలని సూచించారు. భవిష్యత్తులో విద్యార్థులకు టై, బెల్టు, బూట్లు, హ్యాండ్ బ్యాగ్‌తో పాటు అన్ని రకాల కిట్టును ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు వెంకటేష్, చందన, సంగీత, విద్యార్థులు పాల్గొన్నారు.



నోటు పుస్తకాలు అందుకున్న విద్యార్థులు

## ఉత్తమ అవార్డు అందుకున్న ల్యాబ్ టెక్నీషియన్ మునేశ్వరి

**చిన్న చింతకుంట, జూలై 11 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేస్తున్న మునేశ్వరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిర్దేశించిన విధులను అంకిత భావంతో పనిచేసినందుకు శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఇన్చార్జి డిఎంహెచ్ ఓ డాక్టర్ పద్మజ, డా. భాస్కర్ నాయక్, డా. మల్లికార్జున్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు .ప్రభుత్వ దవఖానాలో ల్యాబ్ టెక్నీషియన్‌గా అంకితభావంతో ఉత్తమ సేవలందించినందుకు ఈ ఉత్తమ అవార్డు రావడం సంతోషాన్నిచ్చిందని ల్యాబ్ టెక్నీషియన్ మునేశ్వరి తెలిపారు. ఈ అవార్డు నాకు మరింత బాధ్యతను పెంచిందని ఆమె తెలిపారు.

## పోగొట్టుకున్న మొబైల్ అప్పగింత

**ఖిల్లా గణపురం. జూలై 11. ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్లమాయపల్లి గ్రామానికి చెందిన లక్ష్మయ్య ఏడాది క్రితం తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. అప్పుడే సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసుకున్నాడు. ఆ మొబైల్ ను పోలీసులు గుర్తించి శుక్రవారం ఎస్ఐ జయన్న ద్వారా లక్ష్మయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై పి మాట్లాడుతూ ఎవరైనా మొబైల్‌ఫోన్లు పోయినప్పుడు అందుకు సంబంధించిన యాప్ ద్వారా లేదా పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేస్తే మేము వాటిని వెతికి పెట్టడానికి ప్రయత్నిస్తామని చెప్పారు. మొబైల్ ను ట్రేస్ చేసిన క్రైమ్ కానిస్టేబుల్ పి లింగంను ఎస్సై అభినందించాడు.

## ప్రతి ఇంటికి రెండు మొక్కలు నాటాలి

**మద్దూర్, జూలై 11 ప్రభాతవార్త :** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని నిడ్జింత గ్రామంలో శుక్రవారం బయోసైన్స్ ఉపాధ్యాయుడు కె. శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో విద్యార్థులు మొక్కలు నాటారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల పేరు మీద మరియు ప్రతి ఒక్కరి పేరు మీద మొక్కలు నాటడం వలన పర్యావరణం పరిరక్షణ కాపాడిన వారిని మహితామని వారన్నారు. ఈ కార్యక్రమంలో భీంసేన్, నాగేష్, రామకృష్ణ, ప్రియాంక, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆషాఢ మాసం గోరింటాకు వేడుకలు

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బిజ్వార్**

**ఊట్కూర్, జూలై11 ప్రభాతవార్త:** గోరింటాకు వేడుకల్లో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్ ఉపాధ్యాయులు మహేష్ కుమార్, రమేష్ గోపాల్, నాగరాజు, గజలప్ప, మనోహర్, హర్షద్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, శేఖర్, నరేష్, కృష్ణ, యాసీన్, విద్యార్థులు పాల్గొన్నారు. దామరగిద్ద మండల కేంద్రంలో

## స్థానిక సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం



ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**దామరగిద్ద, జూలై 11 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యేకు స్థానిక సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది దామరగిద్ద మండల కేంద్రంలో ఎస్బిఐ బ్యాంక్ నుండి హైస్కూల్ వరకు సిసి రోడ్డు లేక వర్షం వస్తే నీళ్ల రోడ్డుమీదికే వస్తున్నాయి. దీనివల్ల పిల్లలు నీళ్లల్లో నడుస్తూ స్కూల్‌కి వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. కనకరాయిని గుడి దగ్గర డ్రైనేజీ లేక నీళ్లన్నీ రోడ్డు మీదకి వచ్చి దుర్గంధం వెదజల్లుతుంది. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు 30 లక్షలు సీసీ రోడ్లకు డ్రైనేజీలకు వచ్చి నాలుగైదు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదని వినతి పత్రంలో పేర్కొనడం జరిగింది. వెంబడే సిసి రోడ్లు డ్రైనేజీలు వేసి ఇబ్బందులను తొలగించాలని కోరడం జరిగింది, దీనికి ఎమ్మెల్యే పర్ణికరెడ్డి స్పందిస్తూ ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జోషి, మోహన్, మహేష్, కనకప్ప, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణంపల్లిలో వారాంతపు సంత ప్రారంభం

**అమరచింత జూలై11, ప్రభాతవార్త:** అమరచింత మండలంలోని కృష్ణం పల్లి గ్రామంలో శుక్రవారం వారాంతపు సంతను కృష్ణంపల్లి మాజీ గ్రామ సర్పంచ్ చెన్నమ్మ కురుమన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామంలో వారాంతపు సంత ఏర్పాటు చేసుకోవడం వల్ల గ్రామంలో ఉన్న వ్యాపారస్తులు ఆర్థికంగా ఎదుగుతారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని జూరాల ప్రాజెక్ట్ కు వెళ్లే సందర్శకుల వల్ల రోడ్డుపై కృష్ణం పల్లి గ్రామం ఉండడం వల్ల వ్యాపారం అభివృద్ధి చెందే అవకాశం ఉందని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. అమరచింత మండలంలోని వివిధ గ్రామాల కూరగాయల వ్యాపారస్తులు ప్రతి శుక్రవారం కృష్ణం పల్లి గ్రామంలో వారాంత పు సంతను నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి శ్రీనివాసులు, బాల్ రెడ్డి, బి రాజు, వెంకటన్న, మహేందర్ రెడ్డి, సుదర్శన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం

**కల్వకుర్తి, జూలై 11 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో చిలుక తిరుపతయ్యగౌడ్ కొన్ని రోజుల క్రితం ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందారు. ఆర్థికపరిస్థితి దృష్ట్యా సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకోవడంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.60వేల చెక్కును ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీమెంబర్ జిల్లెల్ల రాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తిరుపతయ్య గౌడ్‌కు అందజేశారు. లబ్ది దారుడు ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి, జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములుకు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, దేవాలయ కమిటీ చైర్మన్ రవి గౌడ్, వైస్ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి, అధ్యక్షుడు మహేందర్, సీనియర్ నాయకులు రవి, మల్లయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి, నాయకులు తాడేం మల్లయ్య, పెరుమాళ్ళ శ్రీశైలం, మొక్తాల యాదయ్య తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు భూమిపూజ

**దేవరకద్ర, జూలై 11 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండలం, వెంకటగిరి గ్రామంలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు ప్లానింగ్ వేసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పేదవాడి సొంతింటి కలను సహకారం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జిఎంఆర్ సహకారంతో, వెంకటగిరి గ్రామ కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో గ్రామానికి వచ్చిన ఇందిరమ్మ లబ్ధిదారులయిన తిరుపతమ్మ, పెబ్బేటి సరోజమ్మ, కొత్త కాపు కవిత, సంఘపాగు అంజమ్మలకు ప్రొసిడింగ్స్ ఇచ్చి పనులనుప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి నాయకులు పెబ్బేటి భీమ్ రెడ్డి, కొత్త కాపురాంరెడ్డి, సోమిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పడమటి కొండారెడ్డి, పంచాయతీ సెక్రెటరీ వంశీ చందర్‌రెడ్డి, గద్వాల్ రవీందర్‌రెడ్డి,ఏఈ, మల్లేశ్వర్ కొత్త కాపు వెంకటేశ్వర్ రెడ్డి ,తిరుపతిరెడ్డి, నారాయణరెడ్డి, శేఖర్ రెడ్డి, నాగిరెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కుటుంబం.. చింతలేని కుటుంబం

**ఇటిక్యాల, జూలై11 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాలలో చిన్న కుటుంబం చింతలేని కుటుంబంగా ఉంటుందని ఆ కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి అవకాశం ఉంటుందని డా. రాధిక అన్నారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రం ఇటిక్యాలలో డా. రాధిక వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పంచాయతీ కార్యదర్శి ఉపాధ్యాయులు కలిసి ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం ముందు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. రాధిక మాట్లాడుతూ ఒక్కరు లేదా ఇద్దరు పిల్లలు ఉంటే ఆ కుటుంబాలు సంతోషంగా ఉంటాయని ముగ్గురు లేదా ఆపైన పిల్లలు కుటుంబాలు కలిగి ఉంటే ఆర్థికంగా ఎదగడానికి ఆస్కారం ఉండే అవకాశాలు తక్కువగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ ఈఓ శేఖర్. వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శి రమేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డును ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌కు వినతి

**దేవరకద్ర, జూలై 11 ప్రభాతవార్త:** అమ్మల్ చెరువుకట్ట కింద 30 ఫీట్ల రోడ్డును సర్వే చేయించి, రోడ్డును ఏర్పాటు చేయాలని శుక్రవారం కౌకుంట్ల తహసిల్దార్ సుందరరాజుకు మాజీ సర్పంచ్ స్వప్న కిషన్‌రావు వినతి పత్రం అందజేశారు. రైతులు, కౌకుంట్ల మండలంలో అమ్మల్ చెరువుకట్ట కింద ముచ్చింతల బాట వరకుదాదాపు వెయ్యిఎకరాల రైతులకు వ్యవసాయ భూములు ఉన్నా యి. రైతులకు చెరువుకట్ట మీద నుండి వెళ్లడానికి చాలా ఇబ్బందికరంగా ఉంది. ప్రస్తుతం చెరు వుకట్ట మీద నుండి ఒక వాహనం వెళ్లిన తర్వాత మరో వాహనం వెళ్లాల్సి పరిస్థితి ఏర్పడ్డది. నక్ష బాటను సర్వేచేసి, రైతులకు పొలాలకు వెళ్లడానికి దారిని ఏర్పాటు చేయాలని తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన కౌకుంట్లమాజీ సర్పంచ్ స్వప్నకిషన్‌రావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్, బుడారెడ్డి,నరసింహులు, కన్నారెడ్డి, రాసాల నరసింహులు, కొండన్న, ప్రభు, గ్రామ రైతులు ఉన్నారు.

## ఉత్తమ మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ శ్రవణ్ కుమార్

◆ప్రశంసించిన నవాబుపేట వైద్య సిబ్బంది

**నవాబుపేట,జూలై 11 ప్రభాతవార్త:** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ మెడికల్ ఆఫీసర్‌గా జిల్లా వైద్యాధికారి డా. పద్మజ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం డీఎంహెచ్ఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జనాభా దినోత్సవం కార్యక్రమంలో ప్రజలకు పలు సేవలు అందించిన జనాభా నియంత్రణలో తమ వంతు పాత్ర పోషిస్తూ సమాజానికి సేవలందించిన ఉత్తమ వైద్యుల సేవలకుప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నవాబుపేట వైద్య సిబ్బంది మాట్లాడుతూ మండల ప్రజలకు గ్రామ స్థాయిలో ఉత్తమ వైద్యసేవలు అందించిన డా. శ్రవణ్ కుమార్ కు ఉత్తమ డాక్టర్‌గా ఎన్నికవ్వడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.నవాబుపేట వైద్య సిబ్బంది సహాయంతో వీరు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి గర్భిణులు, బాలింతలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న బాధితులు, ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సలు పొందిన రోగులకు వైద్యసేవలు అందించారని జనాభా నియంత్రణలో ప్రజలకు అవగాహనకల్పించి అనేక కార్యక్రమాలు చేపట్టి కుటుంబ నియంత్రణ మార్గాలను ప్రోత్సహించారు. అంతేగాక పాఠశాలలు, అంగనవాడీ కేంద్రాల్లో పర్యటిస్తూ పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ ఉత్తమ సేవలు అందించారని వారి సేవలు మరువలేనివని, ఈ సందర్భంగా వాళ్ల తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ రాములు, ఫార్మసిస్ట్ రాఘవేంద్ర పీహెచ్ఎన్ బాలమ్మ ఎంపిహెచ్ ఎస్. జైశీల, విజయమ్మ, ఎంపిహెచ్ఏ శరభ లింగం, పీహెచ్ఎన్ బాలమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ భవాని సింగ్, ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**అమరచింత జూలై 11, ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకల్లో సందర్భంగా శుక్రవారం అమరచింత మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బిజెపి కట్ట దగ్గర బిజెపి నాయకులు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే అమరచింత మండలంలోని కృష్ణం పల్లి గ్రామంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మెరువరాజు, క్యామ భాస్కర్, దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి, అర్జున్ కుమార్, క్యామ భరత్, రాకేష్ శెట్టి, వినోద్ కుమార్, మల్లారెడ్డి, తోకలి భీమసేన, కొంగరి కృష్ణమూర్తి, నాగిరెడ్డి, వీరన్నగౌడ్, శ్రీకాంత్, నరసింహ, రఘు, అంజి, అరవిండ్, పవన్, శరత్, ధర్మపురం శ్రీను, చుక్క నరేష్, వేణు, మన్యపురెడ్డి, సత్యనారాయణ, సురేందర్ రెడ్డి, కృష్ణ నాయక్, భరత్ సింహారెడ్డి, ఒగ్గు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీఓకు ఇంఛార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు

**కృష్ణ, జూలై11 ప్రభాతవార్త:** కృష్ణా మండల నూతన ఎంపీడీవోగా విజయలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. కృష్ణ మండలంలో 18 నెలలుగా ఎంపీడీవోగా విధులు నిర్వహించిన జానయ్య సూర్యాపేట జిల్లాకు బదిలీ కాగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీవోగా విధులు నిర్వర్తిస్తున్న విజయలక్ష్మిపై అధికారుల ఆదేశాలతో ఇంచార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది పంచాయతీ అధికారులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇంచార్జ్ ఎంపీడీవోకు శాలువా పూలమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. కృష్ణ మండలాన్ని అభివృద్ధి పథంలో నడపటానికి తాను శాయశక్తుల కష్టపడతానన్నారు. ఇందుకుగాను నాకు స్థానికుల సహకారం ఉండాలని ఆమె కోరారు.

## కల్వకుంట్ల కవితను కలిసిన మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి

**కోయిలకొండ, జూలై 11 ప్రభాతవార్త :** కోయిలకొండ మండలం కొత్లాబాద్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి శుక్రవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని కల్వకుంట్ల కవిత సూచించారన్నారు. టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, నారాయణపేట నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డిని గెలిపించే దిశగా ముందుకు సాగాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సూచించారని మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి తెలిపారు. టిఆర్ఎస్ పార్టీకి రాబోవు రోజులలో పూర్వ వైభవం తీసుకొస్తామని మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వం చేసిన తప్పిదం వలన భూత్పూర్ నిర్వాసితులు అయోమయం

**మక్తల్ టౌన్, జూలై 11 ప్రభాతవార్త:** భూత్పూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ దగ్గర పునారవాస కేంద్రంపై అఖిలపక్ష నాయకులు చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర మంత్రి డా. వాకిటి శ్రీహరిఇరిగేషన్ అధికారులతో జలసాధన సమీక్ష సమా వేశంలో ఏర్పాటు చేశారు.అప్పుడున్న ఇరిగేషన్ అధికారులు సంపూర్ణంగా 2022లో గత ప్రభు త్వానికి అధికారులు నివేదిక ఇవ్వడం జరిగిందనీ ,పునరవాసం కల్పిస్తామని మోసం చేసిన గత ప్రభుత్వం భూత్పూర్ గ్రామానికి 117 లక్షలు నేరడగం గ్రామానికి 74 లక్షలతో వాలుకట్ట కడితే ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం రెండు గ్రామాలకు లేదు అని రిపోర్టు ఇవ్వడం జరిగింది. దీనిపైన ఇప్పుడున్న ప్రభుత్వం చొరవతో ఆర్ అండర్ సెంటర్ నిర్వాసితులకు ఖచ్చితంగా న్యాయం చేయాలని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరిని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కె.కుర్మయ్య గౌడ్, రఘుపతి రెడ్డి వాకిటి నాగప్ప, కె. చెన్నయ్య గౌడ్, వెంకటయ్య, లక్ష్మారెడ్డి, శేఖర్, వెంకటయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

◆అచ్చంపేట వైద్యాధికారిణి సంధ్యారాణి

**లింగాల, జూలై 11 ప్రభాతవార్త:** వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల చెంచు గిరిజనులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అచ్చంపేట వైద్యాధికారిణి సంధ్యారాణి అన్నారు. శుక్రవారం నల్లమల అటవీ ప్రాంతంలోని అప్పాపూర్ చెంచు పెంటను సందర్శించి ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆశ్రమ పాఠశాల సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగుసూచనలు చేశారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు దూరమవుతాయని అన్నారు. దోమలు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో రాణిస్తారని అందుకోసం ఆరోగ్య విద్య పట్ల అవగాహన పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. వివిధ రకాల వ్యాధులు వాటి లక్షణాలు అవి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో లింగాల హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, అప్పాపూర్ మాజీ సర్పంచ్ బాల గురువయ్య, చెంచు గిరిజన నాయకుడు డీలర్ సన్నయ్య, బిజెపి జిల్లా నాయకులు యాదగిరి సలేశ్వరం తదితరులు పాల్గొన్నారు.

సిబిఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ ఆర్థిక సహకారంతో..

## శ్రీఉమామహేశ్వర దేవస్థానంకు రెండు బస్సులు ఏర్పాటు



బస్సులను ప్రారంభిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై11 ప్రభాతవార్త:** శ్రీ ఉమామహేశ్వరం క్షేత్రంకు భక్తుల సౌకర్యార్థం దృష్టిలో పెట్టుకొని ఉమా మహేశ్వర దేవస్థానం చైర్మన్ మరియు ఈఓ పాలక మండల సభ్యుల విజ్ఞప్తి మేరకు సీబీఎంట్రస్ట్ నుంచిడాక్టర్ చిక్కుడు అనురాధ ఆర్థిక సహకారంతో 2బస్సులను కొండ దిగువ నుండి కొండపైకి బస్సులను ఏర్పాటు చేశారు. ఉమామహేశ్వర దేవస్థానంను అన్ని రకాల అభివృద్ధి చేయడానికి తమ వంతు సహకారం ఎప్పటికిఉంటుందనిఎమ్మెల్యే డాక్టర్‌చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. కొండపైకి బస్సుల సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకొని శ్రీఉమామహేశ్వర స్వామి కృపకు పాత్రులు కాగలరని భక్తులకు సూచించారు. ఉమామహేశ్వరదేవస్థానం చైర్మన్ మాధవరెడ్డి, మరియు పాలకమండల సభ్యులు, ఆలయ అర్చకులు వివిధ విభాగాల చైర్మన్లు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతి నిధులు, స్థానిక నాయకులు, భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 రిజర్వేషన్ చారిత్రాత్మకం నిర్ణయం

బీసీ వర్గాలు అవకాశాలను అందిపుచ్చుకోవాలి : మంత్రి వాకిటి శ్రీహరి



క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**మక్తల్ టౌన్, జూలై 11 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే దిశగా అడుగులు వేస్తున్నందుకుగాను మక్తల్ పట్టణంలో అంబేద్కర్ కూడలి ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీహరి మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు కట్టుబడి తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు అనుగుణంగా నిర్ణయం తీసుకున్న రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర క్యాబినెట్ మంత్రులకు ముఖ్యంగా మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు, మంత్రి వాకిటి శ్రీహరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంబేద్కర్ చౌరస్తాలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి మితాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించుకోవడం జరిగింది. రాష్ట్ర ప్రజలు ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదముద్ర పలకడం, అదే సమయంలో తానుశాసనసభలో ఎమ్మెల్యేగా ఉండి బీసీ రిజర్వేషన్‌కు మద్దతు తెలిపేఅవకాశం కలగడం అదృష్టమని, ఇలాంటి అవకాశాన్ని తనకు కలిగించిన మక్తల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా తాను రుణపడి ఉంటానని రాష్ట్ర మంత్రి డా.వాకిటి శ్రీహరి తెలిపారు. గత అసెంబ్లీ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి, అన్ని పార్టీలతో మంతనాలు జరిపి రిజర్వేషన్ బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపేలా చొరవ చూపిన మంత్రులు, ఇతర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యా, ఉద్యోగరంగంతో పాటు రాజకీయంగా,ఇతర అన్ని అంశాల్లో బీసీ రిజర్వేషన్ అందుబాటులోకి వస్తే ఎంతో ఉన్నతి చెందుతారని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వంతో బీసీరిజర్వేషన్ బిల్లుకు ఆమోదముద్ర వేయించి ఫలాలను అందించేలా కృషి చేయాలని అన్ని పార్టీల నేతలను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ అధ్యక్షులు ఏ.రవికుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, మాజీ జడ్పిటిసి లక్ష్మారెడ్డి ,కట్టా సురేష్, గార్లపల్లి అశోక్ గౌడ్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## గండీడ్‌లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**గండీడ్ జూలై 11, ప్రభాతవార్త:** ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చినహామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నదని గండేడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ జి. లక్ష్మీ ్మనారాయణ లు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కామారెడ్డి లో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమేదం తెలపడం ఎంతో ఆనందాయకమన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం గండేడ్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు కాలుస్తూ సంబరాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించడం వల్ల 56 ఉన్న బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసిందని, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి హామీని ఖచ్చితంగా నెరవేరుస్తుందని,అవసరమైతే 2018 రిజర్వేషన్ చట్టాన్ని సవరించైనా సరే భవిష్యత్తులో ఎలాంటి అటంకాలు లేకుండా బీసీ బిల్లును అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు. అందులో భాగంగానే మహిళలకు ఫ్రీ బస్సు,కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, లాంటి పథకాలను విజయవంతంగా అమలు చేయడమే కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు తీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



**పెబ్బేరు, జూలై 11 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కు ఆమోదం తెలపడం ఎంతో హర్షించదగ్గ పరిణామమని పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం సుభాష్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కి, స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డికి క్షీరాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ రాజ్యాంగ రక్షణ బీసీలకు లేదనే ఆలోచన ఉన్న సమయంలో,ఇప్పుడు అలాంటి భావన తొలగిపోవడానికి ఆస్కారం ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, టౌన్ అధ్యక్షుడు వెంకటరాములు, పురురమణ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడ్, మోతి రాములు,భాను ప్రకాష్ రెడ్డి, దయాకర్ రెడ్డి, రాముల్ యాదవ్, యుగేందర్‌రెడ్డి, సత్యనారాయణ, జగదీశ్వర్ రెడ్డి,అక్కమ్మ, డైరెక్టర్ రాములు నరసింహ, జాంగిరు, వినోదు, లక్ష్మణ్, శాఖాపురం గోవిందు వివిధ గ్రామాల అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

■ బీసీలకు వచ్చే ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు

■ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్

**ఇటిక్యాల, జూలై 11 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంలో త్వరలో జరిగే స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర కాబినెట్ సమావేశంలో నిర్ణయించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ అన్నారు. గురువారం రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో బీసీలకు 42 రిజర్వేషన్లను స్థానిక సంస్థలు ఎన్నికల్లో కల్పించేందుకుఆమోదం తెలపడంతో ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం పుటాన్ దొడ్డి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిలతో కూడిన ఫ్లెక్సీకి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 ఎన్నికల్లో కామారెడ్డిలో ఇచ్చిన డిక్లరేషన్ ప్రకారం రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయించడం బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్ని అవకాశాలలో ముందు ఉంటారని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

### వెల్కిచర్లలో కాంగ్రెస్ సమన్వయ కమిటీ విస్తృత పర్యటన

**భూత్పూర్, జూలై 11,ప్రభాతవార్త:** గ్రామాభివృద్ధే ధ్యేయంగా ఏర్పడిన కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యుల బృందం శుక్రవారం భూత్పూర్ మండలం వెల్కిచర్లలో విస్తృతంగా పర్యటించి గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామంలో నెలకొన్న సమస్యల్ని అడిగి తెల్సుకున్నారు.గ్రామస్థులు పేర్కొన్న సమస్యల్ని తమ ఎమ్మెల్యే జీఎంఆర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తమ ఎమ్మెల్యే జీఎంఆర్ కృషిచేస్తారని సమావేశానికి అధ్యక్షత వహించిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.ఇదేవిధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఈ పర్యటన ముఖ్య ఉద్దేశ్యమని కేసిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందడి నర్సింహ్మారెడ్డి,మండలఎస్టీ సెల్ అధ్యక్షుడు హరియా నాయక్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డిలతోపాటు నాయకులు తిరుపతిరెడ్డి, మాధవరెడ్డి, మాసగౌడ్,రాంరెడ్డి,వెంకటేష్,దెంది లక్ష్మీకాంత్‌రెడ్డి, కిట్టురెడ్డి, టీవీరెడ్డి,తమన్నగౌడ్,రవీందర్‌రెడ్డినర్సింహులు పాల్గొన్నారు.

## బీసీ ప్రజలు మళ్లీ మోసపోవద్దు

◆జిల్లా బీసీ సీనియర్ నాయకులు గవినోళ్ల శ్రీనివాస్



జిల్లా బీసీ సీనియర్ నాయకులు గవినోళ్ల శ్రీనివాస్

**నారాయణపేట ప్రతినిధి, జూలై11 ప్రభాతవార్త:** రాష్ట్ర క్యాబినెట్ పంచాయతీ రాజ్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న ఉద్దేశంతో పంచాయతీరాజ్ చట్టాన్ని సవరించేందుకు ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించినట్టు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీసీ ప్రజలు ఒక్కసారి చరిత్రను పునఃసమీక్షించాలని జిల్లా బీసీ సీనియర్ నాయకులు గవినోళ్ల శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్ - వాస్తవం ఏమిటి? 2018లో రాష్ట్ర ప్రభుత్వం నూతన పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకువచ్చింది. ఇందులో సెక్షన్ 9 ప్రకారం బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించింది. ఆ తర్వాత జూన్ 2018లో జీఓ నం.396 జారీ చేసి స్థానిక సంస్థలన్నింటిలోనూ బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఉంది. అయితే దీనిపై హైకోర్టు మొత్తం రిజర్వేషన్లు 50 శాతాన్ని మించి పోతున్నాయని పేర్కొంటూ ఈ జీఓను కొట్టేసింది. దీనిపై అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అప్పీల్‌కు వెళ్లింది. అయితే సుప్రీంకోర్టు ఆమోదించకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్పీల్ వెనక్కి తీసుకుని, ఆర్డినెన్స్ 2/2018 జారీ చేసి బీసీలకు 22 శాతం రిజర్వేషన్ మాత్రమే కల్పించి పంచాయతీ ఎన్నికలు నిర్వహించిందదని గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ అదే ప్రయోగాన్ని మరో సారి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం యత్నిస్తుంది. కానీ ఈ 42 శాతం రిజర్వేషన్ నిర్ణయం పునర్విచారణకు లోనవుతుంది అన్నారు. గత అను భవాల ప్రకారం,ఇది న్యాయపరంగా నిలవబోదనే అభిప్రాయం న్యాయవాదులు, రాజకీయ పరిశీలకులు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అందుకే బీసీ ప్రజలు మళ్లీ మోసపోవద్దు. ఎన్నికల సమయంలో బీసీలను ఆకర్షించేందుకు తాత్కాలికంగా తీసుకువచ్చే ఈ విధమైన ఆర్డినెన్సులు కోర్టులో నిలవవు అన్నారు. నిజమైన బీసీ సంక్షేమం, రాజకీయం పరిరక్షించాలంటే 9వ షెడ్యూల్ మాత్రమే శరణ్యం అన్నారు.

## మృతుడు కుటుంబానికి ఆర్థిక సాయం

**కల్వకుర్తి, జూలై 11 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన కల్వకుర్తి మండలంలోని గుండూరు గ్రామానికి కృష్ణయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుడు కృష్ణయ్య విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్‌రావు ద్వారా తెలుసుకొని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలోనాయకులు పోతరపల్లి కృష్ణయ్య, మెంట బీరప్ప, తుప్పల రాములు,మెంట వెంకటయ్య, మెంటమల్లేష్, శ్రీనివాసులు, నాగేంద్రం, మొకురాల పరుషరాములు, బాలస్వామి,జంగయ్య, సాయిలు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఎస్ఈ ఆకస్మిక తనిఖీలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 11 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లా విద్యుత్‌శాఖ అధికారి ఎస్ఈ కె. వెంకట్ నర్సింహారెడ్డి జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని రామాలయం వీధి, నాగనూలు రోడ్డులోని గంధం బావి వద్ద, హౌసింగ్ బోర్డు నుండి ఎర్రగడ్డ కాలనీ, టీచర్స్ కాలనీ, శ్రీనగర్‌కాలనీ, వినోబానగర్ వంటి ప్రాంతాల మీదుగా గతంలో ఇల్లు లేని సమయంలో ఏర్పాటు చేసి ఉన్న 11కెవి లైన్ ప్రస్తుతం ఇళ్ల మధ్యలో ప్రమాదకర పరిస్థితిలో ఉండంతో వాటిని మార్చేందుకు ఎన్నో ఏళ్లుగా వినియోగదారులు సామాన్యులు అధికారులచుట్టూ తిరుగుతున్న విషయాన్ని గుర్తించి శుక్రవారం ఆ లైన్ పరిసరాలను పరిశీలించారు. అక్కడ క్కడ వేలాడుతున్న విద్యుత్ తీగలను పరిశీలించి వెంటనే సరి చేయాలని అధికారులను ఆదేశించారు. గృహ వినియోగదారులు వాడుతున్న విద్యుత్ మీటర్లకు సీల్ ఓపెన్ చేసి ఉండడాన్ని గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జిల్లాలోని అన్ని మీటర్లకు సీల్ బిగించాలని ఆదేశించారు. విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు టోల్ ఫ్రీనెంబర్ 8712470915 ఫోన్ చేసి సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు. వారి వెంట డిఈ ఆపరేటర్ శ్రీధర్‌శెట్టి, టెక్నికల్ డిఈ రవికుమార్, విద్యుత్ ఉద్యోగులు రామచందర్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, రమేష్ తదితరులు ఉన్నారు.

## మున్సిపాలిటీ ఆధ్వర్యంలో డ్రైడే

**భూత్పూర్, జూలై11, ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీ కమిషనర్ నూరుల్ నజీబ్ ఆధ్వర్యంలో ఒకటోవార్డు సిద్దయ్యపల్లి డబుల్‌బెడ్ ఇళ్ల సముదాయంలో మున్సిపల్ ఉద్యోగులు,సిబ్బంధి శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించారు.ఈ సందర్భంగా నిల్వనీటిని పారవేసి,రోడ్లపై చెత్తచెదారాన్ని తొలగించి స్వచ్ఛతపై కాలనీ వాసులకు అవగాహన కల్పించారు.డబుల్ ఇళ్ల సముదాయంలో పరిశుభ్రతపై మున్సిపల్ కమిషనర్ మైక్‌ద్వారా అనౌన్స్ చేస్తూ వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేచ్ఛన్ ఇంచార్జీ శివప్రసాద్, ఆర్పీలు బాలస్వామి, కల్పన, అనురాధ, సువర్ణలతో పాటు పారిశుద్ధ్య సిబ్బంధి పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

**నారాయణపేట, జూలై11 ప్రభాతవార్త:** గురువారం రోజు అంతర్జాతీయ పేపర్ బ్యాగ్ డే సందర్భంగా స్థానిక సన్‌షైన్ స్కూల్ నందు అంతర్జాతీయ పేపర్ బ్యాగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరితో పేపర్ బ్యాగ్స్ తయారు చేయించి, వాటి వాడకాన్ని గురించి ప్లాస్టిక్ బ్యాగ్ వాడక నిషేధం గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ అభిలాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సాధన నిర్వహించారు.

## ప్రజలకు వైద్య సేవలు అందించడం ఓ వరం

**దేవరకద్ర, జూలై11 ప్రభాతవార్త:** వైద్య వృత్తిలో ఉంటూ ప్రజలకు సేవలు అందించడం అనేది ఒక వరమని మహబూబ్‌నగర్ డిఎంహెచ్ఓ పద్మజ అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యవృత్తిలో ఉత్తమ సేవలందించిన పేరూర్ పిహెచ్‌సి ఎం.రాజన్న ఎంపిహెచ్ఈఓకి ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సేవలందించేందుకు వివిధ మార్గాలు ఉన్నప్పటికీ, వైద్య వృత్తి ద్వారా అందించే సేవలు ఎంతో గొప్పవని అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**దేవరకద్ర, జూలై 11 ప్రభాతవార్త:** నిరుపేదల పాలిట సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరంలా మారిందని, ప్రతి ఒక్కరు సీఎం రిలీఫ్ ఫండ్ వినియోగించుకోవాలని కాంగ్రెస్ సీనియర్‌నాయకులు గౌని అమరేశ్వర్‌రెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం గుడిబండ గ్రామానికి చెందిన మొలగరి శశికళకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కును దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆదేశానుసారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డికి బాధిత మహిళ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసులు, సంజీవ,రంజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మూడు కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం

- కౌన్సెలింగ్‌లో చేర్చిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్

**మహబూబ్‌నగర్ జూలై11, ప్రభాతవార్త:** పాలమూరు యూనివర్సిటీకి ఇటీవల ఇంజనీరింగ్ కాలేజీ మంజూరైన విషయం విధితమే. ఈ మేరకు తెలంగాణ ఉన్నత విద్యామండలి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ పాలమూరు యూనివర్సిటీని కౌన్సిలింగ్ లో చేర్చింది. కంప్యూటర్ సైన్స్ అండ్ డేటా సైన్స్‌లో 60 సీట్లు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ లో 60 సీట్లు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్‌లో 60 సీట్లు కేటాయిస్తూ కౌన్సెలింగ్ లో చేర్చారని ఉపకులపతి ఆచార్య జిఎన్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పాలమూరు యూనివర్సిటీలో ఇంజనీరింగ్ సీట్లను టీజీ ఎప్సెట్‌లో వచ్చిన ర్యాంకు ప్రకారంగా కేటాయిస్తారని వీసీ

## కల్లు దుకాణాలను తనిఖీ చేసిన పోలీసు సిబ్బంది

**నారాయణపేట, జూలై 11 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణ కేంద్రంలో యాదగిరి రోడ్డులో గల కల్లు తయారీ కేంద్రాన్ని మాగనూరుఎస్సై అశోక్ బాబు తనిఖీలు నిర్వహించగా అక్కడ లభించిన వస్తువులు సిల్వర్ 2 కేజీలది ఒక ప్యాకెట్ నిమ్మ ఉప్పు 500 గ్రాములు సక్రెన్ 600 గ్రాములు కప్ పౌడర్ 300 గ్రాములు 2కల్లు సీసాలు దొరికాయని వాటిపై పంచనామా నిర్వహించికేసు నమోదు చేస్తున్నట్టు ఎస్ఐ అశోక్‌బాబు, పోలీస్ సిబ్బంది హనుమంతు తెలియజేశారు.


**మహిళ నైట్ వాచ్‌మెన్ కావలెను**

జడ్చర్లలోని కస్తూర్బా గాంధీ మైనారిటీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న మహిళ నైట్ వాచ్‌మెన్ పోస్టుకు దరఖాస్తులు తేది:12-07-2025 నుండి 14-07-2025 వరకు స్వీకరించబడును. పై పోస్టుకు అర్హులైన స్థానికులు అయ్యి విద్యార్హత పదవ తరగతి పాస్ అయ్యి వయస్సు 25 నుండి 45 సం॥లు కలిగి ఉండాలని ఎస్.ఓ నాదియ బేగం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల మహిళలు దరఖాస్తులు తీసుకొని పాఠశాలకు రావాలని తెలిపారు.

**డాక్యుమెంట్లు పోయినవి**

ఇందుమూలంగా సమస్త ప్రజలకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమే మనగా నా క్లయింట్ బి.రోహిత్ తండ్రి బి.వినోద్ కుమార్ అడ్రస్ పాతర్‌చెడు గ్రామం,నర్వ మండలం, నారాయణపేట జిల్లా. నారాయణపేటలోని తన అమ్మమ్మ గారింట్లో ఉండగా, ఉద్యోగ అవకాశం కోసం తన ఒరిజినల్ సర్టిఫికెట్ల (ఎస్ఎస్‌సి,ఇంటర్‌మెమోలు, బోనాఫైడ్స్)ను తీసుకొని హైదరాబాద్ పోవడానికిగాను తేదీ: 2.7.2025 నాడు బస్టాండ్లో బస్సు ఎక్కే క్రమంలో పై సర్టిఫికెట్లు పడి పోయినాయి. ఎవరికైనా దొరికితే క్రింది నా అడ్రస్‌కు తెలియజేయగలరు.

జి.రఘువీర్, అడ్వకేట్

హౌస్ నెంబర్ 4754 (మాతృ కృప), గోపాల్ పేట్ వీధి, నారాయణపేట్ పట్టణం, జిల్లా పిన్ కోడ్ : 509210

సెల్ : 9440835594

## గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సేవలు అందించేందుకు 235 కోట్ల రూపాయలతో ఆసుపత్రిని నిర్మించడం నాగర్ కర్నూల్ ప్రజలు అదృష్టవంతులని మంత్రి చెప్పారు. వనపర్తి-జడ్చర్ల రోడ్డు, మహబూబ్‌నగర్-మన్ననూరు రోడ్డును విస్తీర్ణపర్చేందుకు 140 కోట్ల రూపాయలను విడుదల చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.

**విద్య, వైద్యానికే అధిక ప్రాధాన్యత : నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి**



నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలకు విద్య, వైద్యం అధిక ప్రాధాన్యతతో పనిచేస్తున్నామని, నియోజకవర్గంలో అదే తరహాలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ళ రాజేష్‌రెడ్డి ప్రకటించారు. మెడికల్ కళాశాల భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల మంజూరు మాత్రమే కాకుండా, పూర్తిస్థాయి మౌళిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, వైద్య విద్య అనేది కేవలం పాఠశాలలో చదివే కోర్సు మాత్రమే కాదు. అది మనిషి జీవితాన్ని మార్చే విద్యఅని, ప్రతి వైద్య విద్యార్థి లక్ష్యం.. ప్రజలకుమంచి ఆరోగ్య సేవలు అందించడం కావాలని ఆయన పేర్కొన్నారు. ఒక్క డిగ్రీతో వైద్యుల ు కాకుండా, నిజమైన సేవా భావంతో కూడిన వైద్యులు కావాలంటే, వారికి అనువైన శిక్షణ, సదుపాయాలు, వసతులు లభించాలన్నారు. ప్రభుత్వం మెడికల్ కళాశాలల మంజూరును మాత్రమే కాకుండా, ఆయా కళాశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంపైనా పూర్తి దృష్టి సారిస్తోందని. కళాశాల భవనాలు, ల్యాబొరేటరీలు, గ్రంథాలయాలు, వసతి గృహాలు, శిక్షణ ఆసుపత్రులు ఇవన్నీ మెడికల్ విద్యలో అంతర్భాగమని తెలిపారు. నాగర్‌కర్నూల్ మెడికల్ కళాశాలకు అవసరమైన ఏర్పాట్లు వసతుల కల్పనకు మంత్రులకు వివరించారు.

**వైద్య వృత్తిలో ఉన్న గుర్తింపు సమాజంలో ఏ వృత్తిలో లేదు: అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**



తాను ఒక వైద్యుడినేనని, వైద్య వృత్తిలో ఉన్న గుర్తింపు సమాజంలో ఏ వృత్తిలో లేదని, జూనియర్ వైద్యులు వైద్య సేవతో ప్రజల మనసులు గెలుపొందాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచించారు. నాగర్‌కర్నూల్ మెడికల్ కళాశాల, నూతన ప్రజా ప్రభుత్వ వైద్యశాల జిల్లాకే మకుటంగా మారనున్నదన్నారు. సమాజంలో వైద్య ఖర్చులు చాలా పెరిగాయని, పేదలకు వైద్య సేవలు అందించేందుకు వైద్యులు ముందుకు రావాలని, సేవా దృక్పథంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. నాగర్‌కర్నూల్ నల్లమల్ల అటవీ ప్రాంతం అతిసుందరమైన ప్రాంతమని, ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి చేస్తున్నామని అచ్చంపేట నల్లమలను అందమైన ఊటీ ప్రాంతంగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఉషారాణి, గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ బీసీలను మోసగించిన కాంగ్రెస్

**- బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, శ్రీనివాస్‌సాగర్**



మాట్లాడుతున్న శ్రీనివాస్‌సాగర్

**మహబూబ్‌నగర్ జూలై11, ప్రభాతవార్త:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి బీసీలను మోసం చేయాలని చూస్తుందని అమలుకు సాధ్యం కాని విధంగా 42 శాతం రిజర్వేషన్లపై ఆర్డినెన్స్‌కు క్యాబినెట్ మీటింగులో నిర్ణయించడాన్ని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ తప్పు పట్టాడు. బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాటాడుతూ స్థానిక ఎన్నికలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా లేదని అందుకే మొదటి నుంచి కులగణనలో కూడా శాస్త్రీయతను పాటించకుండా ఎన్నికల నిర్వహణపై దాటవేత ధోరణిని అవలంబిస్తోందన్నాడు. ప్రభుత్వానికి స్థానిక ఎన్నికలు నిర్వహించాలనే చిత్తశుద్ధి ఉండి ఉంటే అసెంబ్లీ మరియు మండలిలో బిల్లు ఆమోదం పొందగానే గవర్నర్ ఆమోదింపజేసుకొని గెజిట్ తీసుకొచ్చి ఎన్నికలు నిర్వహించేది కానీ ఏడాదిపాటు ఎన్నికలు నిర్వహించకుండా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసి ఇపుడు ఆర్డినెన్స్ తెచ్చి కోర్టుల్లో వీగిపోయేలా చేసే కుట్రకు మరోసారి తెరలేపింది అని అన్నాడు. 42శాతం రిజర్వేషన్లు అమలు తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని లేని పక్షంలో బీసీల నుంచే వ్యతిరేఖత మొదలవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంత్, డిస్టిక్ క్లబ్ మాజీ జాయింట్ సెక్రటరీ మాద్దూరి కృష్ణ, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, జాంగ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు సి.మహేందర్, బీసీ జర్నలిస్టుసంఘం ఉమ్మడిజిల్లా అధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్ ,బీసీ సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కారం చల్లి మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ

**చిన్నచింతకుంట, జూలై 11 ప్రభాతవార్త :** ఒంటరిగా ఉన్న మహిళ కళ్లలో కారంచల్లి మెడలో ఉన్న నాలుగు తులాల బంగారు గొలుసును ఎత్తుకెళ్లిన ఘటన మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నచింతకుంట గ్రామానికి చెందిన సాయమ్మ (65) తన ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో అదే గ్రామానికి చెందిన మరికల్ వెంకటమ్మ, సాయమ్మ ఇంట్లోకి ప్రవేశించి ఇంట్లో ఉన్న కారం కంట్లోకి చల్లి మెడలో నాలుగు తులాల బంగారు గొలుసును బలవంతంగా లాక్కొని వెళ్లిపోయింది. నిన్నటి నుండి మరికల్ వెంకటమ్మ లాక్కొని పోయిన పుస్తెలతాడు దొరకకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మరికల్ వెంకటమ్మపై స్నాచింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామ్‌లాల్ తెలిపారు.

## ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్

**■ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్‌చందర్**

**వనపర్తి, జూలై11 ప్రభాతవార్త:** ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కు ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచందర్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్‌చందర్ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కు క్యాబినెట్ ఆమోదించినందుకు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరు కలిసి ఘనంగా సంబరాలు చేసుకో వడం జరిగిందన్నారు. 42శాతం రిజర్వేషన్‌కు క్యాబినెట్ ఆమోదించినందుకు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు, పిసిసి సభ్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్, వనపర్తి నియోజకవర్గసమన్వయకర్త, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ వైస్ చైర్మన్, మున్సిపల్‌మాజీ కౌన్సిలర్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళ సోషల్ మీడియా, కాంగ్రెస్ పార్టీ అనుబంధసంఘాల నాయకులు అందరు కలిసిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభి.షేకం చేసిఒకరికి ఒకరుస్వీట్లు తినిపించుకొని ఘనంగా సంబరాలు జరుపుకోవడం జరిగిందన్నారు.



డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## బిజెపి పాలమూరు గ్రామీణ మండల కమిటీ ఎన్నిక

**మహబూబ్‌నగర్ జూలై11, ప్రభాతవార్త:** బిజెపి పాలమూరు గ్రామీణ మండల కమిటీని శుక్రవారం ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడు బొంగు గంగన్న, మండల ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, రాజేందర్‌రెడ్డి, మండలఉపాధ్యక్షులు శంకరమ్మ, ఎ.సత్యరెడ్డి, కె.నాగభూషణం, కార్యదర్శులు జెల్లి కోటేశ్, ఇర్యానాయక్, భక్కి శ్రీనివాసులు లను బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యురాలు జి.పద్మజ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, మండల ఇన్చార్జి పందురంగారెడ్డి శుక్రవారం నియమించారు. ఈ కార్యక్రమంలో సీనియర్‌నాయకులు శ్రీనివాస్‌లు, రాజుగౌడ్, కె.సతీష్ కుమార్, దేశం మహేష్‌గౌడ్, లక్ష్మయ్య, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కె.చంద్రశేఖర్ పాల్గొన్నారు.




నూతన కమిటీ సభ్యులు

# భూ పంపిణీ చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదే

**◆ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మా ◆ 4 ఎకరాల 20 గుంటల్లో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన**

**కల్వకుర్తి, జూలై 11 ప్రభాతవార్త:** నాటి ప్రధాని ఇందిరాగాంధీ హయంలో భూ సంస్కరణ చట్టాలు తీసుకొచ్చి భూమిలేని నిరుపేదలకు లక్షలాది ఎకరాలు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సిహ్మ అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని 99 సర్వే నెంబరులో 4 ఎకరాల20 గుంటల వ్యవసాయ భూమిలో రూ.45కోట్లతో నిర్మించే 100 పడకల ఆసుపత్రి, కొట్ర నుంచి తలకొండపల్లి వరకు రూ.40కోట్లతో నిర్మించే బీటీ రోడ్డులకు రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంనరతి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, రాజేష్‌రెడ్డిలతో కలిసి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సిహ్మఅన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తలకొండపల్లి, కడ్తాల్ 30 పడకల ఆసుపత్రులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యమాన్ని గుర్తించి తెలంగాణఇచ్చింది కాంగ్రెస్సే అని పేర్కొ న్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో కల్వకుర్తి ప్రాజెక్టు నీళ్లను పొలాలకు ఎలా పారించారో, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి కృష్ణా జలాలకు పారించి రైతుల కళ్ళని నెరవేరుస్తామన్నారు. మంత్రి జూపల్లికృష్ణారావు మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. దేశానికి రాష్ట్రానికి రక్షణగా నిలిచింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. పర్యాటక అభివృద్ధికి రూ.5కోట్లు మంజూరు హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయంలో అభివృద్ధికి నోచుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో వేలకోట్ల నిధులతో కల్వకుర్తి అభివృద్ధి పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. అనంతరం మహిళా సంఘం సభ్యులకురూ.6కోట్లు చెక్కులుఅందజేశారు. అనంతరం మంత్రులను పలువురు యాదవ సోదరులు గొంగడితో సన్మానించారు. కార్యక్రమంలో కలెక్టర్ బాదావత్ సంతోష్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కమిషనర్ అజయ్ కుమార్, డీఎంహెచ్ఓ రాజేశ్వరి, డీసీహెచ్ఓ రామకృష్ణ, ఆర్డీఓ శ్రీనునాయక్, తహసీల్దార్ ఇబ్రహీం, పొల్యూషన్ బోర్డు మెంబర్ ఠాకూర్‌బాలాజీసింగ్, మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్‌కుమార్, యెన్నం భూపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ అశోక్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్ కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



కల్వకుర్తిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న మంత్రులు



మంత్రులను గొంగడితో సన్మానిస్తున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ్మా

## కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**- మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు**

**వెల్దండ, జూలై 11 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో నుండి సిర్సనగండ్ల వరకు రూ.40 కోట్ల నిధులచే నిర్మించే డబుల్ రోడ్డు బీటీ రహదారి పనులకు శుక్రవారం భూమి పూజ కార్యక్రమాలకు రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డివెంకటరెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, పౌర సరఫరాల శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులు ముఖ్య అతిథులుగా పాల్గొని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రాన్ని ప్రగతి బాటలో నడిపిస్తామని రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం అన్ని రకాలుగా దోచుకుందని దుయ్యబట్టారు. నియోజకవర్గానికి పెద్దఎత్తున నిధులు అందించి అభివృద్ధి పరుస్తామని, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గ్రామాలను సైతం అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తామని కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. అంతకు ముందుకు మంత్రులను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు డప్పుల మేళాలు, బాణ సంచాలతో స్వాగతం పలికారు. ప్రత్యేక క్రేన్ ద్వారా పూలమాలను మంత్రులకు అందించారు. అంబేద్కర్, ఇందిరా గాంధీ విగ్రహాలకు మంత్రులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ రహదారి గుండా గ్రామంలోకి ఓపెన్ టాప్ జీపులో వెళుతూ ప్రజలకు అభివాదం చేశారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, పిసిబి మెంబర్ ఠాగూర్ బాలాజీ, వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమ మనీలా సంజీవ్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, కాంట్రాక్టర్ శశిపాల్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, రవీందర్‌రావు, తక్కల్లపల్లి శేఖర్, యన్నం శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, నాయకులు అలీ, కేశమల్ల కృష్ణ, శ్రీనివాస్‌యాదవ్, నారాయణనాయక్, శంకర్‌నాయక్, పోలే రాజు, పుల్లయ్య, ఎర్ర శ్రీను ముదిరాజ్, రమేష్, భరత్‌గౌడ్‌తో పాటు తదితరులున్నారు.



డబుల్ రోడ్డు బీటీ రహదారి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న దృశ్యం

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

**దేవరకద్ర, జూలై11 ప్రభాతవార్త:** సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని దేవరకద్ర ఎస్సై బి.నాగన్న అన్నారు. శుక్రవారం దేవరకద్ర మండలం కోయిల్‌సాగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగన్న మాట్లాడుతూ మొబైల్ ద్వారానే 80 సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని, సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని, విద్యార్థులు అవగాహన పెంచుకొని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు. అదే విధంగా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మహిళలు చిన్నపిల్లలపై నేరాలు ఎక్కువ అయ్యాయన్నారు. వీటి కట్టడికి చట్టాల ద్వారానే కాక మానవుల మనసులో మార్పు రావాలని దేవరకద్ర ఎస్సై బి.నాగన్న అన్నారు. అనంతరం తన బాల్యంలో ఉన్నప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, కోయిల్‌సాగర్ మాజీ సర్పంచ్ వెంకటేష్, చందుగౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సోదరుడిపై జిల్లా అధ్యక్షుడికి ఫిర్యాదు

**తనకు ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేసిన కృష్ణయ్య యాదవ్**

**రాజాపూర్, జూలై11 ప్రభాతవార్త:** జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి సోదరుడు జనంపల్లి దుశ్యంత్ రెడ్డిపై శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్, దేవరకద్ర ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి కి ఫిర్యాదు చేశారు. పార్టీ కార్యకర్తలను పట్టించు కోకుండా అన్యాయాలకు, అక్రమాలకు పాల్పడుతూ కార్యకర్తలపై దాడికి పాల్పడుతున్నారని ఆయన ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు కత్తెర కృష్ణయ్య యాదవ్ తెలిపారు. దుష్యంత్ రెడ్డి నుంచి తనకు ప్రాణహాని ఉందని అంతకు ముందు రోజు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ విషయమై స్పందించి చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డికి ఇచ్చిన ఫిర్యాదుల పేర్కొన్నట్లు కత్తెర కృష్ణ యాదవ్ తెలిపారు.



జిఎంఆర్‌కు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

**నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డి**



మొక్క నాటుతున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

**నారాయణపేట టౌన్, జూలై11 ప్రభాతవార్త:** వన మహోత్సవం కార్యక్రమంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణపేట పట్టణంలోని ఐదవ వార్డులో మొక్కలు నాటి నీళ్ళు పోశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే పర్ణికరెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో నాటిన మొక్కలను సంరక్షించుకోవడం అంతే ముఖ్యమన్నారు. మొక్కలను రోడ్లకు ఇరువైపులా పొలాల గట్లపై పెంచాలన్నారు. మొక్కలు నాటి అడవి సంపదను కాపాడు కోవాలన్నారు. అనంతరం యాదగిరి రోడ్డులో బ్లడ్ బ్యాంకు, పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ స్టాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, పట్టణ, వివిధ మండలాల నాయకులు ఉన్నారు.

## అంగన్ వాడీ కేంద్రాలలో పిల్లల సంఖ్యను పెంచాలి

**అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు**

**ఇటిక్యాల, జూలై 11 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలోని అంగన్వాడీ కేంద్రాలలోచిన్నారుల హాజరు శాతాన్ని పెంచాలని ప్రభుత్వం చిన్నారులకు అందిస్తున్న నాణ్యమైన పౌష్టికాహారం నేను ప్రకారం అమలు చేయాలని అలాగే గర్భిణీ స్త్రీలకు అందించే గుడ్లు, పాలు పౌష్టికాహారం నాణ్యమైనవిగా ఉండేలా చూసుకోవాలని ఇబ్బందికి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని నక్కలపల్లి, కొత్త దేవరపల్లి గ్రామాలలో గల అంగన్వాడి కేంద్రాలను, వననర్స రీలను జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు పరిశీలించారు. ఈ సందర్భంగా వన మహోత్సవంలోభాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహమ్మద్ హజార్ మోహియుద్దీన్, ఏపీవో శివజ్యోతి, పంచాయతీ కార్యదర్శి రేణుక, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్‌అసిస్టెంట్, మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు రాజ్‌కుమార్, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## కల్లు కాంపౌండ్‌ను తనిఖీ చేసిన పోలీసులు

**నారాయణపేట ప్రతినిధి, జూలై11 ప్రభాతవార్త:** మరికల్ మండలం కేంద్రంలో మద్వార్ రోడ్‌లో గల కల్లు కాంపౌండ్ పైన శుక్రవారం కృష్ణ ఎస్ఐ నవీద్ ఆకస్మిక తనిఖీ నిర్వహించగా హెచ్‌డిపిఈ 18.885 కేజీలు లూస్‌పౌడర్ 20.53 కేజీలు లేబుల్ లేని వైట్ పౌడర్ 5.74 కేజీలు మత్తు పదార్థాలు 12 కల్లు సీసాలు పట్టుబడినట్లు వాటిపైన పంచనామ నిర్వహించి కేసు నమోదు చేస్తున్నట్లు సమచారం.

## పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు

**నారాయణపేట ప్రతినిధి, జూలై 11 ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా జూలై 1 నుండి ఆపరేషన్ ముస్కాన్ ప్రారంభమైన సందర్భంగా కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 30 మంది బాలా కార్మికులను పట్టుకోగా అందులో 22 మంది బాలురు, 08 బాలికలను ఆపరేషన్ ముస్కాన్ టీం పట్టుకోవడం జరిగిందని వారిని సంరక్షణ గృహాలకు తరలించడం జరిగింది అని తెలిపారు. అనంతరం చైల్డ్ వెల్ఫేర్ కమిటీద్వారా వారికి కౌన్సెలింగ్ ఇచ్చి విద్యార్థులను స్కూల్లోకి పంపించడం జరుగుతుందని పనిలో పెట్టుకున్న వారికి జరిమానా విధించడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా 18 సంవత్సరాలలోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైందని దానిని అనుభవించటం ప్రతి పౌరుని యొక్క హక్కు అని కొంత మంది బాలలతో ప్రమాదకర పనులు చేయిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని అలాంటి వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రజలు 1098కి గాని లేదా112, డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## చట్ట సవరణ చేసి పోటీకి అవకాశం కల్పించాలి

**బిజినేపల్లి, జూలై11 ప్రభాతవార్త:** పంచాయతీ రాజ్ చట్టం 2018 కి చట్ట సవరణ చేపట్టి ఆంక్షలు లేకుండా అందరికీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పిం చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మండల సీపీఐ మండల సహాయ సెక్రటరీ భూపేష్ బాబు డిమాండ్ చేశారు. సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కాలం చెల్లిన ఇద్దరు పిల్లల నిబంధనను తొలగించి ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి గ్రామాభివృద్ధి పాటుపడుతారని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు.

## అటవీలోకి అటవీ ఉత్పత్తుల కోసం వెళ్ళి శవమై..

**లింగాల, జూలై 11 ప్రభాతవార్త:** అడవిలోకి అటవీ ఉత్పత్తుల కోసం వెళ్ళిన వ్యక్తి కుళ్ళిన శవమైనదిగా గుర్తించారు పోలీసులు. ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపిన కథనం మేరకు లింగాల మండలంలోని అప్పాపూర్ పెంటలోని తోకల మల్లయ్య తండ్రి మల్లయ్య గత నెల 28 తేదిన అటవీ ఉత్పత్తుల కోసం వెళ్ళి అటవీలో తప్పిపోయాడు. అదే రోజు అతని భార్య లింగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టగా ఈ నెల 10 తేదిన గురువారం అడవీలో కుళ్ళినశవమైనదిగా గుర్తించినట్లుగా తెలిపారు. శుక్రవారం డాక్టర్లు, పోలీసులు వెళ్ళి శవ పంచనామా నిర్వహించగా, ఎలుగుబంటి దాడిలో మృతి చెందినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చినట్లు తెలిపారు. ఇంకా పూర్తి సమాచారం శవ పరీక్ష అనంతరం తెలుస్తుందని ఎస్సై తెలిపారు.

## ప్రయోగాలు ఛాత్రోపాధ్యాయులకు ఉపయోగకరం

**- ప్రిన్సిపాల్ గోవిందరాజులు, సూపరింటెండెంట్ రామకృష్ణారావు**

**మహబూబ్‌నగర్ జూలై11, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యా కళాశాలలో సైన్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే ప్రభుత్వ డైట్, బీఈడీ కళాశాలలో సైన్స్ విద్యార్థులకు జీవశాస్త్రం, భౌతిక రసాయన శాస్త్రాల్లోని సంక్లిష్ట అంశాలను ప్రాక్టికల్స్ ద్వారా వివరించారు. కల్తీ అయిన పదార్థాలను గుర్తించడం, అయస్కాంతాలు, ధ్వనికి సంబంధించిన ప్రయోగాలు అదేవిధంగా ఆమ్లాలు, క్షారాలకు సంబంధించి, ప్రయోగాలను ప్రదర్శించి వివరించారు. కళాశాలలో ఇలాంటిసైన్స్ ప్రయోగాలు నిర్వహించడం ఛాత్రోపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరమని ప్రిన్సిపాల్ గోవింద రాజులు, సూపరింటెండెంట్ రామకృష్ణారావు తెలిపారు. సైన్స్ అకాడమీకి టెక్ మహేంద్ర కంపెనీ వారు స్పాన్సర్, కార్యక్రమంలో సైన్స్ అకాడమీ ప్రతినిధులు రేవతి, సత్యానంద్, సభ్యులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న ప్రపంచ జనాభాపై దృష్టి సారించాలి

**తెలకపల్లి, జూలై 11 ప్రభాతవార్త:** వేగంగా పెరుగుతున్న ప్రపంచ జనాభా నేపథ్యంలో వనరుల కొరత, పర్యావరణ క్షీణత, ఆరోగ్య సంరక్షణ, విద్య, ఉపాధి వంటి సవాళ్లపై దృష్టి సారించాలని వైద్యాధికారి డా. సంధ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జనాభా నియంత్రణ సుస్థిర అభివృద్ధి ద్వారా భవిష్యత్ తరాలకు వనరులను సంరక్షించడం లక్ష్యంగా పెట్టుకోవాలని, మాతా, శిశు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రపంచ జనాభాలోయువత పెద్ద భాగంగా ఉన్నందున, వారి విద్య, ఉపాధి, నాయకత్వ అవకాశాలను మెరుగుపరచడానికి అందరం కృషి చేయాలని అన్నారు. సూపర్‌వైజర్ వీర్‌పాల్, సీనియర్ అసిస్టెంట్, ఆరోగ్య సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్లు, ఆశాలు పాల్గొన్నారు.

## ఆవాజ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలి**

**నారాయణపేట, జూలై 11 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ వద్ద రాష్ట్ర ఆవాజ్ సంఘం మూడవ మహాసభలను జయప్రదం చేయాలని ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలి, అధ్యక్షులు సోఫీ ఆవాజ్ రాష్ట్ర మూడవ మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గద్వాల్ జిల్లా కేంద్రంలో ఈ నెల 13,14 తేదీలలో నిర్వహిస్తున్నారని దేశంలో ప్రజల మధ్య కేంద్ర బిజెపి ప్రభుత్వం మతాలను సాకుగాచూపుతూ మత ఘర్షణలకు పూనుకుంటాందని ఘాటుగా విమర్శించారు. గత 40 ఏళ్లకు పైగా ఆవాజ్ ఏర్పడిన నాటి నుంచి మైనార్టీల సంక్షేమం కోసం పేదరికం నిర్మూలన కోసం నిరక్షరాస్యతను పారదోలేందుకు నిరుద్యోగం వెనుకబాటుతనాన్ని తరిమికొట్టేందుకు అనేక సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు. వీటితోపాటు లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ రాజ్యాంగ హక్కుల సాధన కోసం విశాల ప్రాతిపదికన ఆవాజ్ పని చేస్తుందని తెలిపారు. కుల, మత భేదాలు లేకుండా అన్ని వర్గాలను సమానంగా ప్రతి ఒక్కరూ చూడాలని, రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ అనుభవించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అణగారిన వర్గాల వెనుకబాటుతన్నాన్ని బిజెపి ఆసరాగా చేసుకొని బిజెపి పాలిత రాష్ట్రాల్లో మైనార్టీలపై విచ్చలవిడిగా దాడులు చేయిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గో రక్షణ పేరుతో మూక దాడులు జరుగుతున్నాయని, వాటిని వెంటనే ఎక్కడికక్కడ ఆపేయాలని హెచ్చరించారు. ఆవాజ్ మహాసభలకుకవులు కళాకారులు, కార్మిక ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల అనుబంధ సంఘాల నాయకులు అందరూ మహాసభలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారని, ఈ పరిణామం సంతోషించేదగ్గ విషయమని తెలిపారు. గద్వాల జిల్లా కేంద్రంలో మక్కా మసీదునుంచి ఈనెల13వ తేదీన భారీ ర్యాలీ నిర్వహించనున్నామని తెలిపారు. 14వ తేదీన ప్రతినిధుల మహాసభ ఉంటుందని ఈ మహాసభలకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సద్దాం హుసేన్, షోబ్, ముబషీర్ పాల్గొన్నారు.